క్లుప్తంగా

సలీమాకు దాతల చేయూత



నెల్లికుదురు : మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లికి చెందిన ఎండీ సలీమా లివర్ వ్యాధితో బాధపడుతోంది. కాగా బుధవారం దాతల సహకారంతో బాధితురాలికి రూ.లక్ష నగదు అందజేసినట్లు ఎన్‌జీఎఫ్ అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్, జనరల్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి తెలిపారు. అమెరికాలో ఉన్న గ్రామానికి చెందిన చిదిరాల రాజు రూ.50వేలు, ఎన్‌జీఎఫ్ సభ్యులు కలిసి రూ.50వేలు మొత్తం రూ.లక్ష అందించినట్లు పేర్కొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మకరజ్యోతి దర్శనం



మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం 'మకరజ్యోతి దర్శనం' పూజలు నిర్వహించారు. శబరిమల సన్నిధిలో సాయంత్రం 6.45 గంటలకు మకరజ్యోతి దర్శనం జరగగానే 30 సెకన్ల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కర్పూరంతో హారతి వెలిగించారు. శబరిమలలో సాంప్రదాయం ప్రకారం నిర్వహించే పూజలను అనుసరించి హారతి కర్పూరంతో మకరజ్యోతి ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాల్వకు గండి



నెల్లికుదురు : ఇనుగుర్తి మండలం మీట్యాతండా శివారు మగ్యతండా పరిధిలో గల ఎస్సారెస్పీ కాల్వకు మంగళవారం గండిపడింది. ఈ కాల్వకు గతంలో పడిన గండి పక్కనే మళ్లీ గండి పడడంతో సాగుకోసం సిద్ధం చేసిన పంట పొలాలు కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాల్వకు కొద్దిదూరంలో ఉన్న మోరి వద్ద చెత్త అడ్డుగా ఉండడంతో నీరు వెనకకు రావడంతోనే కాల్వకు గండ్లు పడుతున్నాయని, అధికారులు గమనించి వెంటనే మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. గండిపడిన కాల్వను ఆ శాఖ అధికారులు డీఈ రాందాస్, ఏఈలు సుష్మ, వినయ్ రైతులతో కలసి సందర్శించి పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్ : పట్టణంలోని నందమూరినగర్ కాలనీకి చెందిన యాకూబ్ పాషా బుధవారం తన ద్విచక్ర వాహనంపై మూడు కొట్ల సెంటర్ నుంచి కోర్టు వైపునకు వస్తున్నాడు. అదే మార్గంలో వెనక నుంచి వస్తున్న కారు యాకూబ్ పాషా ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతడికి తీవ్రగాయాలు కాగా వెంటనే 108లో చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పండుగపూట విషాదం

● గుండెపోటుతో మహిళ మృతి



సావిత్రి (ఫైల్)

గార్ల : సంక్రాంతి పండుగ పూట ఓ వివాహిత గుండెపోటుకు గురై మృతిచెందిన సంఘటన మంగళవారం గార్లలో చోటుచేసుకుంది. గార్లలోని మెయిన్ బజార్‌కు చెందిన జంజిరాల సావిత్రికి (45) ఒక్కసారిగా గుండెనొప్పి రావడంతో ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందింది. పండుగ పూట మెయిన్ బజారులో విషాదఛాయలు అలుముకున్నాయి.

యువకుడిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్ : విద్యార్థిని వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై మహబూబాబాద్ టౌన్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పరిచయమైన ఓ యువతితో తనను ప్రేమించాలని యువకుడు ఒత్తిడికి గురిచేయగా ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు యువకుడిని మందలించి పద్ధతి మార్చుకోవాలని పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి కేసు నమోదు చేశారు.

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

మహబూబాబాద్ రూరల్ : చికిత్స పొందుతున్న వృద్ధురాలు మృతిచెందిన సంఘటన మానుకోటలోని నడివాడలో మంగళవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై వి.దీపిక తెలిపిన వివరాల ప్రకారం.. నడివాడకు చెందిన తీగల రాజమ్మ (75)కు చుట్ట తాగే అలవాటు ఉంది. ఈ నెల 8వ తేదీన చుట్ట ముట్టించుకుంటుండగా ప్రమాదవశాత్తు ఆమె చీరపై నిప్పురవ్వలుపడి అంటుకున్నాయి. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ మృతిచెందింది. మృతురాలి కుమారుడు యాకన్న ఫిర్యాదు మేరకు ఏఎస్సై పి.రమేశ్ శవపంచనామా నిర్వహించారు.

విగ్రహాల ఏర్పాటుపై కసరత్తు

● ఇటీవల మున్సిపల్ ఆధ్వర్యంలో రెండు విగ్రహాల ఏర్పాటు
● రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటుపై సంఘాల దృష్టి

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలో విగ్రహాల ఏర్పాటుపై పలు సంఘాల నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే సర్దార్ సర్వాయి పాపన్న, తీగల సత్యనారాయణ, చాకలి ఐలమ్మ విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇటీవలే మున్సిపల్ ఆధ్వర్యంలో రెండు విగ్రహాలు ఏర్పాటు చేశారు. మానుకోట మున్సిపల్ పరిధిలో 36 వార్డులు..68,889 మంది జనాభా, 57,828 మంది ఓటర్లు ఉన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో విగ్రహాల ఏర్పాటుపై ఆయా సంఘాల నాయకులు దృష్టి పెట్టారు.

పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుకు కసరత్తు

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారు. అందుకోసం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు ఫ్లోర్ లీడర్‌లను, ప్రజాప్రతినిధులను కలిసి అనుమతి స్థలం కేటాయించాలని వినతులు ఇచ్చారు. ఎట్టకేలకు కురవి రోడ్డులో స్థలం కేటాయించారు. ఇటీవల పనులకు శంకుస్థాపన చేసేందుకు సిద్ధం కాగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. అయితే అదే ప్రాంతంలో కాకుండా మోడల్ మార్కెట్ ఎదుట రద్దీగా ఉండే ప్రాంతంలో పెద్ద విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

రజక సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న డివైడర్ ప్రాంతంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. సంఘం నాయకులు పలుమార్లు ఇచ్చిన వినతులను సాధారణంగా కౌన్సిల్ తీర్మానించినట్లు చెబుతున్నారు. అదే విషయంలో సంఘం ఆధ్వర్యంలో ప్లాన్ చేస్తున్నారు. నర్సంపేట రోడ్డులో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.



మూడుకొట్ల సెంటర్‌లో సత్యనారాయణ విగ్రహ ఏర్పాటు కోసం చేస్తున్న నిర్మాణపనులు



చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలం

25న సత్యనారాయణ విగ్రహావిష్కరణ

సీపీఐ ఆధ్వర్యంలో మూడుకొట్ల సెంటర్‌లో తీగల సత్యనారాయణ, తెలంగాణ సాయుధ పోరాట స్మృతి చిహ్నం ఏర్పాటు కోసం పనులు జరుగుతున్నాయి. సత్యనారాయణ విగ్రహాన్ని ఈనెల 25న ఆవిష్కరించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు మురళీనాయక్, కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు మాత్రం విగ్రహాల ఏర్పాటుకు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. ప్రస్తుతం మానుకోటలో విగ్రహాల ఏర్పాటుపై చర్చ సాగుతోంది.

సంక్షిప్త సమాచారం

పాలాభిషేకం



నెల్లికుదురు : రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలన అందిస్తున్నట్లు బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మధన్ అన్నారు. నిజామాబాద్ రైతుల కలైన పసుపుబోర్డు ప్రారంభించిన ప్రధాని మోదీ, నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ల చిత్రపటాలకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుధవారం బీజేపీ నాయకులు, రైతులతో కలసి పాలాభిషేకం చేశారు.

డోర్నకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి

డోర్నకల్ : నియోజక వర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను డోర్నకల్‌లో ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా నాయకుడు కాపరబోయిన సత్యనారాయణ కోరారు. డోర్నకల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ డోర్నకల్‌లో మెరుగైన విద్యావసతులు లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అమ్మపాలెంలో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కురవిలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయాలని కోరారు.

క్రీడా పోటీలు

మహబూబాబాద్ అర్బన్ : నెహ్రూ యువకేంద్రం వరంగల్ ఛత్రపతి శివాజీ సేన యూత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ క్రీడలు నిర్వహిస్తున్నామని నెహ్రూ యువ కేంద్ర సభ్యులు సుజిత్ బుధవారం తెలిపారు. ఆసక్తిగల యువకులు ఈనెల 16వ తేదీ లోపు తమ పేర్లు నమోదు చేసుకోవలని, 17, 18 తేదీల్లో క్రీడలు ప్రారంభమవుతాయని, పూర్తి వివరాలకు 7285901093 నంబర్‌లో సంప్రదించగలరు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

దంతాలపల్లి /పెద్దవంగర : ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ కళాకారుల రాష్ట్ర నాయకుడు చిలుముళ్ల సుధాకర్ కోరారు. మాదిగకళాకారుల రథయాత్ర బుధవారం మండల కేంద్రంలో ప్రారంభం కాగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదురు సైదులు ఆధ్వర్యంలో డప్పుచప్పుల్లతో కళా ప్రదర్శన చేపట్టారు. ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు శాగంటి రమేష్, చిలుక భిక్షపతి, వీరస్వామి, కృష్ణ, ప్రవీణ్, చిరంజీవి, సిద్ధూ, రవి, తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి కల్పించాలి

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు జీవనోపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేదాసు రమేష్, కార్యదర్శి పగిడిపాల వెంకటరాములు, సహాయ కార్యదర్శి జిట్టబోయిన యాకన్న బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యమ కళాకారుల్లో కొంతమంది అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు తమకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈనెల 17వ తేదీన హనుమకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో జరగనున్న పాటల పల్లకి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి



నెహ్రూసెంటర్ : రాష్ట్రంలోని నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి (రూ.3,016) ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్ డిమాండ్ చేశారు. అఖిల భారత యువజన సంఘం (ఏఐవైఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. తోట రమేష్, బల్లెం శ్రీకాంత్, అభిలాష్, రేషపల్లి సాయి, గుగులోత్ అనిల్, హర్షవర్ధన్,ధరావత్ అనిల్, వంగ శ్రీనివాస్, చిరంజీవి పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

నర్సింహులపేట : కాంగ్రెస్ అభివృద్ధికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు జినుకుల రమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని గ్యామాతండాలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.నాయకులు ఇర్రి లింగారెడ్డి, చిర్ర సతీష్, ఖాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోదారంగనాథుల కల్యాణం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని రెడ్యాలలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గోదారంగనాథుల కల్యాణాన్ని అర్చకులు బుధవారం నిర్వహించారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిందురెడ్డి, విజయకాంత్ రెడ్డి, శిల్పరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మరిపెడ : మండలంలోని ప్రజ్ఞ ఉన్నత పాఠశాలలో 2009–10బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గురువులను ఘనంగా సత్కరించారు. గురువులు ఉపేందర్‌రెడ్డి, రమాదేవి, అనంతరాములు, రవి, సురేందర్, మధుకర్, ఉప్పలయ్య, రఘురాం, శంకర్, ఉమ, అబేధా, లాలు, విద్యార్థులు అక్రంబోటు, ప్రవీణ్‌కుమార్, గణేష్, మునీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గోవును పూజించాలి



గార్ల : టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కనుమ పండుగ సందర్భంగా బుధవారం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. టీటీడీ ధర్మ ప్రచార మండలి సభ్యుడు ఎం.రాములు గోపూజను భక్తులకు వివరించారు. గోవును పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని ఆయన భక్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు అచ్యుతాచార్యులు, భక్తులు మాజీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, పి.కుటుంబరావు, కట్ట రమేష్, పి.సతీష్‌కుమార్, వి.శ్రీనివాసరావు, అత్తులూరి సత్యం, కనకమ్మ, కవిత, విజయ, భారతి, మాణిక్యమ్మ, సరోజిని, మంగతాయారు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ నోటు కలకలం



కురవి : మండల కేంద్రంలో నకిలీ నోటు కలకలం సృష్టించింది. స్థానిక హోటల్‌లో గుర్తుతెలియని వ్యక్తి టిఫిన్ చేసి వందనోటును యజమాని వెంకన్నకు ఇచ్చాడు. కొంత సమయం తర్వాత హోటల్ యజమాని కౌంటర్‌లోని నగదును లెక్కిస్తుండగా నకిలీ వందనోటును గుర్తించి ఏం చేయాలో తోచక గొల్లుమన్నారు.

రైతుల కళ్లలో కాంతినింపిన ప్రభుత్వం

● పతంగులు ఎగురవేసిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



పతంగులు ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్ : రైతుల కళ్లలో కాంతి నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు మంత్రిపదవి రావాలని కోరుతూ ఫొటోతో రాసిఉన్న పతంగులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు బహూకరించగా వాటిని ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా మురళీనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల సాయిసింధు, చంద్రలేఖ రామరాజు, ధరంసోత్ నారాయణ్ సింగ్, గోనె శ్యామ్ రావు, కొండి సాయికిరణ్ నేత, వేముల వెంకన్న, దొంతు నరేష్, గంద్రాతి మల్లేష్, రావిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి



పెద్దవంగర: బహుమతులు అందజేస్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూరు/తొర్రూరు రూరల్/ పెద్దవంగర : తెలుగు వారి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో, డివిజన్ కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో, తొర్రూరు మండలంలోని సోమారం, అమ్మాపురం గ్రామాల్లో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, నాయకులు హమ్యానాయక్, రంగు మురళి, బానోత్ సీతారాం నాయక్, గోపాల్, సోమన్న, సంకుపల్లి రవీందర్ రెడ్డి, చిలుక దేవేంద్ర, వెలిదె మంజుల, ప్రశాంతి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న.. సల్లంగా చూడన్న



మల్లికార్జునస్వామికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు



దేవుడి గుట్టపై వేసిన పెద్దపట్నం

గూడూరు : మండలంలోని మచ్చర్ల శివారు దేవుడి గుట్టపై మల్లికార్జునస్వామి మూడ్రోజుల జాతరను యాదవ సంఘం నాయకులు వైభవంగా నిర్వహించారు. మంగళవారం సంక్రాంతి పర్వదినం రోజున ఆలయం ఎదుట పెద్ద పట్నం వేసి మల్లికార్జునస్వామికి కల్యాణం జరిపించారు. గ్రామస్తులతో పాటు మండలంలోని పలు గ్రామాల భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం బోనాలు చెల్లిస్తూ.. మచ్చర్ల మల్లన్నా.. చల్లంగ చూడన్నా అంటూ వేడుకున్నారు. సంతానం కోరే మహిళలు ఆలయం ఎదుట వరం పట్టారు. శివసత్తుల పూనకాలు, పార్లు దండాలు, పెద్దపట్నం, ఒగ్గుకళాకారులు కథలతో భక్తులను అలరించారు. బుధవారం జాతర చివరలో భాగంగా గుట్ట కింద ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జాతర నిర్వాహకులు పెద్దగొల్ల కాడబోయిన నర్సయ్య, సారగొల్ల గజ్జి నర్సయ్య, ఆవుల రాములు, జక్కుల ఉప్పలయ్య, గుండెబోయిన చిన్నయాకయ్య, వెంకటేష్, మల్లయ్య, వెంకన్న ఏర్పాట్లు చేశారు.

అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

మల్లికార్జునస్వామి దీవెనలతో అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల శివారు దేవుడిగుట్టపై జరిగిన జాతరలో మల్లికార్జునస్వామిని మంగళవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు. జాతర కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుడి గుట్టపై జాతర ప్రదేశానికి రహదారి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, వాంకుడోత్ కొమ్మాలు, బీరం శ్రీపాల్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా యేనె రామస్వామి జాతర



పెద్దవంగర : మండలంలోని గంట్లకుంట శివారులో యేనె రామస్వామి జాతర ఉత్సవాలు నిర్వహించారు. కోర్కెలు తీర్చే కొంగు బంగారం రామస్వామి వారిని దర్శించుకొనేందుకు జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు వెంకట రమణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు ముత్తినేని సోమన్న, బండి సతీష్, రావుల సత్యనారాయణ తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రత్యేకంగా ఎడ్లబండ్లను అలంకరించుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేపట్టారు. ఈ వేడుకలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక పేరంటాలు



వేడుకల్లో పాల్గొన్న మహిళలు

మహబూబాబాద్ రూరల్ : కనుమ సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో మహిళలు సామూహిక పేరంటాల కార్యక్రమం బుధవారం జరుపుకున్నారు. ఆలయ కమిటీ సెక్రటరీ ఇమ్మడి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయగా మహిళలు వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాలతో గడిపారు. ఈ కార్యక్రమంలో చౌడవరపు మంజువాణి, సుజాత, తోర్నాల నాగమణి, భువనగిరి చంద్రకళ, అరుంధతి, సోమా చంద్రకళ, శ్రీరంగం సుభాషిని, ప్రొద్దుటూరి కృష్ణకుమారి తల్లాడ శ్రీదేవి, చీదర ధనలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు

వైద్యం అందించడం లేదని ఆవేదన



ఆస్పత్రి వరండాలో పడుకున్న శంకరమ్మ

దంతాలపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లిన ఓ రోగికి వైద్యం అందించడం లేదని రోగి కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. పులుగుజ్జ శంకరమ్మ సంక్రాంతి పండుగకు మండల కేంద్రంలోని తన తల్లి బయ్య రాధమ్మ ఇంటికి వచ్చింది. మంగళవారం శంకరమ్మ వాంతులు చేసుకుంటుందని ప్రజావైద్యశాలకు తీసుకు వెళ్లారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్సుకు రోగి తమ్ముడు 'మా అక్క(కల్లు) తాగి వాంతులు చేసుకుంటుంది పరీక్ష నిర్వహించాలని' కోరాడు. అందుకు నర్సు రోగిని ఐదు నిమిషాలు కూర్చోబెట్టండి.. బీపీ చూస్తాను.. వెంటనే చూడడం కుదరదని చెప్పింది. సదరు నర్సు ఆస్పత్రిలో 2ఎంఎం ఇంజక్షన్‌లు లేవు..బయట కొనుగోలు చేసి తీసుకురావాలని ప్రవీణ్‌కు సూచించింది. అందుకు ప్రవీణ్ వైద్యురాలికి ఫోను చేయగా సిగ్నల్ లేదని ఫోన్ కట్ చేసిందన్నారు. సొంత గ్రామానికి చెందిన వైద్యురాలు ఆస్పత్రికి వచ్చిందని తమకు నాణ్యమైన వైద్యసేవలు అందుతాయని ఆశించామని ఆవేదన వ్యక్తం చేశాడు. 24 గంటలు వైద్యం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్న ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం, సౌకర్యాలు ఉండక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆస్పత్రిలో వైద్యానికి పనికి వచ్చే వస్తువులని, వైద్యులను అందుబాటులో ఉంచేలా చూడాలని కోరుతున్నారు.

మరిపెడ రూరల్: వీరారంలో ముగ్గు వేస్తున్న మహిళ



గార్ల: సంక్రాంతి ముగ్గు వేస్తున్న మహిళలు



మహబూబాబాద్ రూరల్: బహుమతి అందజేస్తున్న వాసవీ క్లబ్ బాధ్యులు



ఘనంగా సంక్రాంతి సంబురాలు

జిల్లావ్యాప్తంగా మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మహిళలకు ముగ్గులు, యువతకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పోటీలకు పలువురు పాల్గొని విజేతలను ప్రోత్సహించారు.

– సాక్షి నెట్‌వర్క్



డోర్నకల్: ఉయ్యాలవాడలో సంక్రాంతి వేడుకలు



చిన్నగూడూరు: బహుమతి అందజేస్తున్న నాగేశ్వర్



మరిపెడ రూరల్: మూలమర్రితండాలో..



దంతాలపల్లిలో..



బయ్యారం: ఇర్సులాపురంలో..